# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 14-03-2023**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2023-03-14 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2023-03-15 | 2023-03-16 | 2023-03-17 | 2023-03-18 | 2023-03-19 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 6.0 | 10.0 | 15.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 34.7 | 35.1 | 34.6 | 33.8 | 32.7 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 18.6 | 18.2 | 18.5 | 18.0 | 17.8 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 79 | 75 | 81 | 80 | 88 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 50 | 55 | 53 | 58 | 62 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 7.0 | 8.0 | 7.0 | 8.0 | 10.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 110 | 150 | 150 | 150 | 160 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 4 | 5 | 4 | 5 | 4 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి వర్ష సూచన వున్నది. గరిష్ఠ ఉష్ణోగ్రత 33-35 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 18-19 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

వర్ష సూచన మరియు ఈదురు గాలుల ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున పురుగు మందులు వర్షం లేని రోజున ఉదయం గాలి ఉదృతి తక్కువగ ఉన్నప్పుడు పిచికారి చేయాలి .

## ఎస్.ఎం.ఎస్. సలహా:

వర్ష సూచన ఉన్నందున రైతులు కళ్ళేలపై ఉన్న ధాన్యాన్ని ప్లాస్టిక్ షీట్లతో కప్పి భద్రపరచుకోవాలి. ఈదురు గాలుల ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు వహించాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుత వాతావరణంలో వేరుశనగ పంటలో రసం పీల్చు పురుగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా అంతర్వాహిక కీటక నాశినులైన మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. (లేక) ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. (లేక) అసిఫేట్ 1.5 గ్రా. /లీ. నీటికి చొ.న కలిపి పిచికారి చేసుకోవాలి. |
| వరి | • ప్రస్తుత వాతావరణం వరిలో కాండం తొలుచు పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేక) క్లోరంత్రనిలిప్రోల్ 0.3 మి.లీ./లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుతం ఉష్ణోగ్రతలు పెరుగుతూ ఉక్కపోతతో కూడిన |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| | వాతావరణం వుండే అవకాశం ఉన్నందున పక్వ దశలో వున్న వరిలో సుడిదోమ ఆశించే అవకాశం వుంది. నివారణగా మొక్కలకు గాలి, వెలుతురు తగిలేల పాయలు తీసి బుప్రొఫెజిన్ @ 1.5 మి.లీ. (లేక) ఇతోఫెన్ ప్రాక్స్ @ 2 మి.లీ./ లీ. నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేయాలి. |
| చెరుకుగడ | • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు చేరకులో కాండం తొలుచు పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా ఆలస్యంగా వచ్చిన పిలకలను తీసివేసి మురుగు నీటిపారుదల సౌకర్యం ఉండేలా చూడాలి. • ట్రైకోగ్రామ ఖిలోనిస్ గుడ్డు పరాన్నజీవిని ఎకరాకు 20,000 చొ.న 120 రోజుల నుండి ప్రతి 7-10 రోజుల వ్యవధిలో 6-8 సార్లు పైరులో వదలాలి. • మొక్క క్రింద ఎండుటాకులను రెలచి క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేక) మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ./ లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మిరప | • ప్రస్తుతం మిరప పంటలో పైముడుత మరియు లోముడుత ఆశించే అవకాశం వుంది. నివారణగా ఫాసలోన్ (జొలాన్) 3 మి.లి. (లేక) డైఫెంతియురాన్ 1 గ్రా. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| మామిడి | • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు మామిడి పంటలో తేనెమంచు పురుగులు ఆశించి నష్టపరిచే అవకాశం ఉంది. నివారణగా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. /లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుతం పెరుగుతున్న ఉష్ణోగ్రతలు మామిడిలో తామర పురుగుల ఉధృతి అధికమయ్యేందుకు అనుకూలం. నివారణగా అజాడిరక్టిన్ 1500 పి.పి.ఎం. 2 మి.లీ. (లేక) వేప నూనె 10 మి.లీ. /లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుతం ఉష్ణోగ్రతలు పెరుగుతూ ఉన్నందున 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు చొ.న తోటలకి నీరు అందించాలి. దీని వలన పిందె పెరుగుదల బాగా వుండి పిందె రాలుట తగ్గుతుంది. • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు పిందె రాలుట అధికంగా ఉన్నట్లయితే నివారణగా ప్లానోఫిక్స్ 1 మి.లీ./ 4.5 లీ. నీటికి చొ.న కలిపి మొగ్గ మరియు పూతపై పిచికారి చేసుకోవాలి. |
| కస్తూరి మెలోన్ | ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు దోస మరియు పుచ్చ పంటలలో తామర పురుగులు ఆశించి వైరస్ తెగుళ్ళు వ్యాపింపజేసే అవకాశం వుంది. తామర పురుగుల నివారణగా స్పైనోసాడ్ 0.35 మి.లీ./ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |